క్లుప్తంగా

నేడు డిప్యూటీ సీఎం పర్యటన

శ్రీరంగరాజపురం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి సోమవారం మండలంలో పర్యటించనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ మణి ఆదివారం విలేకరులకు తెలిపారు. సోమవారం ఉదయం 7 గంటలకు తయ్యూరు సచివాలయం, ఓహెచ్ఆర్ ట్యాంకు, తయ్యూరులోని వైఎస్సార్ మినరల్ వాటర్ ప్లాంట్, 8 గంటలకు కటికపల్లె దళితవాడలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభిస్తారని, అనంతరం కటికపల్లెలో బహిరంగ సమావేశంలో మాట్లాడుతారని తెలియజేశారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: మండలంలోని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పర్యటిస్తారని ఎంపీడీఓ పురుషోత్తం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు వెదురుకుప్పంలో వైఎస్సార్ చేయూత 4వ విడత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: వైఎస్సార్ చేయూత చెక్కులు సోమవారం డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ రామనాథరెడ్డి తెలిపారు.

తాగునీటి సమస్యలకు ప్రాధాన్యం



పెద్ద తయ్యూరులో బిగిస్తున్న పైపులు

శ్రీరంగరాజపురం: వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ వరదమ్మ అన్నారు. ఆదివారం 50 బసివిరెడ్డిపల్లె, పెద్దతయ్యూరు దళితవాడలో పైపులైన్ల ఏర్పాటు పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఇప్పటికే పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి లక్షలు వెచ్చించినట్టు చెప్పారు.

డీసీసీ బ్యాంకు ప్రారంభం



పెనుమూరులో డీసీసీ బ్యాంకును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కార్వేటినగరం: పెనుమూరు మండల కేంద్రంలో నూతన డీసీసీ బ్యాంకును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి, భూగర్భ, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డీసీసీ బ్యాంకు ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ రెడ్డెమ్మ, ఎంపీ రెడ్డెప్ప కలసి ప్రారంభించారు. రెడ్డెమ్మ మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం బ్యాంకు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. జగనన్న ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ కింద యంత్ర పరికరాలు, తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నామన్నారు. ఎంపీపీ హేమలతా రెడ్డి, జెడ్పీటీసీ దొరస్వామి యాదవ్, మండల కన్వీనర్ విజయకుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవిందరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుభాషిణి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ద్రాక్షాయణి, డీసీసీ బ్యాంకు జిల్లా డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, జిల్లాపరిషత్ కో–ఆప్షన్ మెంబర్ అమీన్, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, నాయకులు దూది మోహన్, నీలాపండరీనాథ్, దాముత తదితరులు పాల్గొన్నారు.

కర్మక్రియల షెడ్డు నిర్మాణం పూర్తి



నిర్మాణం పూర్తయిన కర్మక్రియల షెడ్డు

పుత్తూరు: మున్సిపాలిటీ 3వ వార్డులోని ముత్తుస్వామి ఆలయం వద్ద కర్మక్రియల షెడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. జనరల్ ఫండ్స్ రూ.8 లక్షలతో ఈ షెడ్డును నిర్మించారు. గతంలో పట్టణ ప్రజలు ముత్తు స్వామి ఆలయం వద్ద కర్మక్రియలు జరుపుకునేవారు. ఆలయం దుస్థితికి చేరడంతో అక్కడ కర్మక్రియల నిర్వహణ చేసుకోలేక స్థలాభావంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంత్రి ఆర్కే రోజా ఆదేశాల మేరకు ముత్తుస్వామి ఆలయ సమీపంలోనే షెడ్డు ఏర్పాటు చేశారు. పట్టణంలోని హరిశ్చంద్ర శ్మశాన వాటికను సైతం రూ.1.60 కోట్లతో ఆధునీకరించారు. ఈ రెండు అభివృద్ధి పనులను మంత్రి రోజా చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

వరసిద్ధునికి రూ.లక్ష విరాళం



కాణిపాకం: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన విద్య కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు అందించారు. ఆలయానికి ఆదివారం సాయంత్రం విచ్చేసిన దాతలకు స్వామివారి దర్శనం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

దామరపాకం.. ప్రగతి పథం

- టీడీపీ గెలిచిన పంచాయతీలోనూ అభివృద్ధి
- చంద్రబాబు హయాంలో కానరాని అభివృద్ధి
- మూడు దశాబ్దాల నీటి సమస్యకు పరిష్కారం

మూస పద్ధతికి అలవాటుపడిన పంచాయతీ ప్రజలు టీడీపీకి మద్దతు పలుకుతూ వచ్చారు. దీంతో సర్పంచ్ ఎన్నికల్లో ఈ పంచాయతీలో టీడీపీ మద్దతుదారే విజయం సాధించారు. అయినా ఈ పంచాయతీపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, స్థానిక మంత్రి ఆర్కేరోజా ఎలాంటి వివక్ష చూపలేదు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందిస్తున్నారు. దశాబ్దాల కాలంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పచ్చనేతలు పరిష్కరించకపోయినా మంత్రి ఆర్కేరోజా పరిష్కరించి ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు.

దామరపాకం సచివాలయ పరిధిలో సంక్షేమాభివృద్ధి		
పథకం	లబ్ధిదారుల సంఖ్య	నగదు (రూ.లో)
అమ్మ ఒడి	178	81,25,222
వసతి దీవెన	96	14,65,086
విద్యాదీవెన	121	30,29,800
రైతు భరోసా	258	1,41,04,150
పింఛన్	439	4,07,12,000
చేయూత	185	81,93,750
ఆసరా	396	1,23,31,942
సున్నవడ్డీ రుణాలు	549	29,86,187
ఆరోగ్యశ్రీ	102	28,36,579
కోవిడ్ సాయం	568	5,68,000
ఇళ్లపట్టాలు	47	1,15,62,000
సంపూర్ణ పోషణ	150	28,09,500

నగరి: మండలంలోని దామరపాకం పంచాయతీలో దామరపాకం, టీవీ కండ్రిగ, కళ్యాణకుప్పం, దామరపాకం హరిజనవాడ, ఆదిఆంధ్రవాడ గ్రామాలున్నాయి. 550 కుటుంబాలు ఉండగా 2096 మంది జనాభా ఉన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఈ గ్రామంలో అభివృద్ధి జాడ కనిపించలేదు. స్థానికంగా లభించే నీరు తాగడానికి అనువుగా లేకపోయినా మూడు దశాబ్దాలుగా ఆ సమస్యను ఎవరూ చెవికెక్కించుకోలేదు. దీంతో దామరపాకం అభివృద్ధికి దూరమైంది. అయినా అనాదిగా వచ్చే మూస పద్ధతిలో స్థానిక ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లోను టీడీపీ మద్దతుదారుకే పట్టం కట్టారు. అయినా ప్రభుత్వం, స్థానిక మంత్రి ఆర్కేరోజా ఈ పంచాయతీపై ఎలాంటి రాజకీయ వివక్ష చూపలేదు. ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించడంతోపాటు, స్థానిక ప్రజలు దశాబ్దాల తరబడి ఎదుర్కొన్న తాగునీటి సమస్యను పరిష్కరించి తాగునీరు అందిస్తున్నారు. 17 హేబిటేషన్లు దాటి 12 కిలోమీటర్ల దూరం పైపులైను ఏర్పాటుచేసి తాగునీటి అందించారు. గ్రామాల్లోని వీధులకు సిమెంటు రోడ్లు వేశారు. రూ.కోటి వ్యయంతో గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ ఒకే ప్రాంగణంలో నిర్మించి పాలనను ప్రజలకు చేరువ చేశారు. ఈ కార్యాలయాలకు వెళ్లేందుకు సిమెంటు రోడ్డును నిర్మించారు. నాడు నేడు పథకంలో రూ.20.74 లక్షల వ్యయంతో గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను నవీకరించారు. బాల, బాలికలకు బాత్రూమ్‌లు, నీటి వసతి, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం లేని పాఠశాలకు అన్నీ సమకూరాయి.

ప్రతి ఇంటికీ సంక్షేమం

గతంలో జన్మభూమి కమిటీల పెత్తనంతో కొంత మంది తెలుగు తమ్ముళ్లకు మాత్రమే అరకొరగా సంక్షేమం అందేది. నేడు సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి కుటుంబానికి కావలసిన అవసరాలను గుర్తించి అందరికీ సంక్షేమం అందిస్తున్నారు. దామరపాకం సచివాలయ పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.13.4 కోట్ల సంక్షేమం అందింది. రూ.1.97 కోట్ల మేర అభివృద్ధి పనులు జరిగాయి. తలుపు తట్టి మరీ పింఛన్ అందిస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గ్రామంలో ఒకే చోట నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్

తాగునీటి సమస్య తీరింది



తాగునీటి సమస్యతో ఎప్పటి నుంచో ఇబ్బందిపడుతున్నాం. పట్టించుకున్నవారు లేరు. దీంతో కొందరు బైక్‌లో వెళ్లి సుదూర ప్రాంతంలోని వేలావడి నుంచి తాగునీరు తెచ్చుకునేవారు. మంత్రి రోజా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మా గ్రామానికి విచ్చేసిన సమయంలో సమస్యను విన్నవించుకున్నాం. ప్రత్యేక చొరవతో ఆమె సమస్యను పరిష్కరించారు.
– కోమల, దామరపాకం

రాజకీయాలకతీతంగా అభివృద్ధి



సచివాలయ పరిధిలో పార్టీలు చూడకుండా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరిగాయి. సుమారు రూ.కోటి వ్యయంతో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ ఒకే ప్రాంగణంలో నిర్మించారు. దీంతో పరిపాలన చేరువైంది. ప్రతి ఇంటికి సంక్షేమం అందుతోంది. పక్షపాతం చూడకుండా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు.
– గురుమూర్తి, టీవీ కండ్రిగ

గ్రామంలోనే పట్టుకుంటున్నాం



గ్రామానికి పన్నెండు కిలోమీటర్ల దూరం నుంచి 17 హేబిటేషన్లు దాటి మా గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు వస్తుందంటే అది మంత్రి ఆర్కే రోజా భగీరథ ప్రయత్నమే. నేడు ఎలాంటి అవస్థలు లేకుండా గ్రామంలోనే కొళాయిల ద్వారా తాగునీరు పట్టుకుంటున్నాం. సున్నా వడ్డీ రుణాలు, ఆసరా లాంటి పథకాలు ఆదుకుంటోంది. ఇది మరువలేని సాయం.
– కృష్ణవేణి, దామరపాకం

మెండుగా అభివృద్ధి పనులు



సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులు మెండుగా జరిగాయి. వీధులకు సిమెంటు రోడ్లు వచ్చింది. నాడు–నేడు పథకంలో పాఠశాలలను నవీకరించారు. పాఠశాలలోనే మరుగుదొడ్లు కట్టించారు. మోడ్రన్ టేబుల్స్ ఏర్పాటుచేశారు. గ్రామంలో ఇంటి స్థలాలు లేనివారికి పట్టాలు ఇచ్చారు. తాగునీటి సమస్య పరిష్కరించారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు.
– కె.గోవిందస్వామి రెడ్డి, టీవీ కండ్రిగ







టీవీ కండ్రిగ గ్రామంలో వేసిన సిమెంటు రోడ్డు, నాడునేడులో నవీకరించిన ప్రాథమికోన్నత పాఠశాల, గ్రామంలోనే స్వచ్ఛమైన తాగునీరు పట్టుకుంటున్న మహిళలు, దామరపాకం దళితవాడలో వేసిన సిమెంటురోడ్డు, సచివాలయానికి వేసిన సిమెంటు రోడ్డు

ఇంత జనమా ..!

నగరి: ''ఇంత జనం ఇక్కడి నుంచి వచ్చారబ్బా..'' మేదరమిట్ల సిద్ధం సభను చూస్తున్న ప్రజల నోట వచ్చిన మాట ఇది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సభలకు మాత్రం ఇంతలా జనం ఎలా వస్తున్నారబ్బా. ఇది జనమా.. జన సంద్రమా. వీరు అక్కడకు ఎలా చేరుకున్నారు? ఎట్లా అక్కడి నుంచి వారి ప్రాంతాలకు చేరుకుంటారు? ఎంత అభిమానమున్నా ఇంత జనం వస్తారా ఇది నిజమేనా అంటూ సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు.



ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షిస్తున్న మహిళలు

నగరవాసులకు ఆహ్లాదం

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్రంలోని పట్టణ, నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సమీపంలో నగరవనాలను అభివృద్ధి చేసినట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. తిరుపతి రోడ్డు పెనుమూరు క్రాస్‌వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో రూ.2 కోట్లతో ఏర్పాటు చేసిన నీవా నగరవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డితో కలిసి పార్కును చూశారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ చిత్తూరువాసులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఇచ్చేందుకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతోపాటు ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు వాకింగ్ ట్రాక్ తోపాటు ఇతర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు.



నగరవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఈ నగరవనాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో బాలకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు పోకల అశోక్‌కుమార్, లీనారెడ్డి, కృష్ణమూర్తి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ రజనీకాంత్ పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో అభిషేకం

గంగాధర్ నెల్లూరు: మండలంలో వేపంజేరిలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనారాయణ స్వామికి భక్తిప్రపత్తులతో అభిషేకం నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేశారు. అభిషేక పూజల అనంతరం ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు అలంకరించారు. ఈ పూజకు చెన్నైకి చెందిన హారతి జనార్దన్ దంపతులు ఉభయ దారులుగా వ్యవహరించారు. అలాగే కోనేటి వద్ద ధన్వంతరి వినాయకస్వాములకు అభిషేక పూజలు చేశారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు భాగవతారిణి జ్యోత్స్న హరికథాగానం చేశారు. అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నల్ల వెంకటేశ్వర్ రెడ్డి, అర్చకులు విష్ణుస్వామి, గోవిందస్వామి, భక్తులు పాల్గొన్నారు.

నేడు ఎంవీఐ కార్యాలయం ప్రారంభం

నగరి: పట్టణంలో మంత్రి ఆర్కేరోజా చొరవతో ఏర్పాటు చేస్తున్న మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవీఐ) కార్యాలయం సోమవారం ప్రారంభం కానుంది. మున్సిపల్ పరిధి రాజీవ్‌నగర్ సమీపం ఎస్‌కేఎస్ కాంపౌండ్ వద్ద ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని సోమవారం సాయంత్రం మంత్రి ఆర్కేరోజా ప్రారంభించనున్నట్లు ఆర్టీవో వాసుదేశ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సమష్టి కృషితో గెలుద్దాం



కృపాలక్ష్మికి మంగళహారతులిచ్చి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

పాలసముద్రం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా సమష్టి కృషితో ముందుకు పోదామని గంగాధరనెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి అన్నారు. ఆదివారం మండలంలోని వనదుర్గాపురం, తొట్టికండ్రిగ, కేజీపురం, శ్రీకావేరిరాజుపురం, సింహరాజు పురం, పాలసముద్రం పంచాయతీల్లో జెడ్పీటీసీ సభ్యుడలు అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ తులసి యాదవ్, పార్టీ కార్యాకర్తలతో కలసి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన గురించి ప్రజలకు వివరించారు. అధికార పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు అవాస్తవాలు, అక్రమ పొత్తులతో ఎన్నికలకు సిద్ధమయ్యాయని విమర్శించారు. అయితే సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా ఎన్నికలకు సిద్ధమైన వైఎస్సార్ సీపీకి ప్రజల ఆశీస్సులే శ్రీరామరక్షగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షురాలు గాలి జ్యోతి, రైతు భరోసా కేంద్రం చైర్మన్ పోలయ్య, సర్పంచ్ నరసింహరాజు, గాలి మహేష్‌బాబు, అయ్యప్ప, నాయకులు షణ్ముగరెడ్డి, చంద్రశేఖర్‌రాజు, సుబ్రమణ్యం, రవిరెడ్డి, మునస్వామినాయుడు, శేఖర్ రాజు, విజయ్, ధనంజయులు, సుబ్రమణ్యరెడ్డి, క్రిష్ణయ్య, లోకిదాస్, వరదరాజు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డుకు భూమి పూజ

పుత్తూరు: మండలంలోని ఎస్వీపురం పంచాయతీ డంపింగ్ యార్డుకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ మంత్రి ఆర్కే రోజా కృషి ఫలితంగా మండలంలో తుడా నిధులతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. డంపింగ్ యార్డు సిమెంట్ రోడ్డు పనులకు సైతం తుడా నిధులు రూ.26 లక్షలతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎస్వీ పురం గ్రామస్తులు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురు చూసిన సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వైస్ ఎంపీపీ ఉపేంద్ర, దొరస్వామి, యాదవేంద్రరెడ్డి, నానీ, వెంకమరాజు, మధు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పార్టీ గెలుపే లక్ష్యం

- అత్యధిక మెజారిటీ సాధనకు కృషి
- సంక్షేమ పథకాల అమలులో చరిత్ర
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వెదురుకుప్పం: గెలుపే లక్ష్యంగా పనిచేసి మరోసారి వైఎస్సార్‌సీపీకి ప్రజలు పట్టం కట్టేలా కృషి చేయాలని రాష్ట్ర అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండలంలో పర్యటించారు. వెదురుకుప్పంలో రూ. 39.50 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం చవటగుంట పీఏసీఎస్ కార్యాలయంలో ఏటీఎం కేంద్రాన్ని ప్రారంభించి మంత్రి పెద్ది రెడ్డి మాట్లాడారు. సంక్షేమ పథకాల అములులో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి పనులకు భీజం పడినట్లు పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. వెదురుకుప్పం మండలం నియోజకవర్గంలోనే మంచి పట్టు, బలమైన నాయకత్వం ఉన్న ప్రాంతమన్నారు. గతంలో 2019లో జరిగిన ఎన్నికల్లో మండలంలో వచ్చిన మెజారిటీ కంటే ఈ పర్యాయం జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అందరూ కలసికట్టుగా అత్యధిక మెజారిటీ సాధించాలన్నారు. గంగాధరనెల్లూరును గెలిపించుకుని సీఎం జగన్‌కు కానుకగా ఇవ్వాలని, ఈ ప్రాంతం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి, మాట్లాడుతూ, తన తండ్రి బాటలోనే తానూ పయనిస్తూ ప్రజలకు సేవ చేస్తానన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నికల్లో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి



ఏటీఎం ప్రారంభోత్సవంలో పూజలు చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, సమన్వయకర్త కృపాలక్ష్మి

మంత్రులకు ఘన స్వాగతం

మండలంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైఎస్సార్‌సీపీ నేతల నుంచి ఘన స్వాగతం లభించింది. ముందుగా పచ్చికాపల్లంలో ఆయనకు నాయకులు బ్రహ్మరథం పట్టారు. బాణ సంచా మోతతో పూల వర్షం కురిపించారు. వెదురుకుప్పంలో పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతించారు. గంటావారిపల్లెలో ఎంపీపీ నాగరాణి ఆధ్వర్యంలో మహిళలు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కేంద్ర సహకార బ్యాంకు జిల్లా చైర్‌పర్సన్ రెడ్డెమ్మ, ఎంపీపీ నాగరాణి, వైస్ ఎంపీపీ విజయ, జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బండి గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి. ఉపాధ్యక్షుడు రామయ్య, మాజీ మండల అధ్యక్షుడు పేట ధనంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, బూత్ కమిటీ కన్వీనర్ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు మునింద్రారెడ్డి, రాధిక, భాస్కర్, హరి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్ శిల్ప, మాజీ ఎంపీపీలు అరుణ, పురుషోత్తం, జ్ఞానకొండారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మునస్వామి, సింగిల్‌విండో డైరెక్టర్ మునిక్రిష్టా రెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, యువత మండల అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలార్‌ప్రకాష్, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురువారెడ్డి, రోశిరెడ్డి, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నగరి పట్టణంలో పోలీస్ కవాతు



పోలీసు కవాతులో మాట్లాడుతున్న డీఎస్పీ నరసింహమూర్తి

నగరి: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రం నగరిలో ఆదివారం పోలీస్ కవాతు నిర్వహించారు. పట్టణంలోని ఓంశక్తి ఆలయ సర్కిల్ నుంచి బస్టాండు వరకు అనంతరం పళ్లిపట్టు రోడ్డు, నాగలాపురం రోడ్డులో కవాతు నిర్వహించారు. కవాతు ముగింపులో బస్టాండు ప్రాంగణంలో డీఎస్పీ నరసింహ మూర్తి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగేలా ప్రజల సహకరించాలన్నారు. రెండు, మూడు రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తున్నందున ఎన్నికల నియమావళి పట్ల పౌరులు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయరాదన్నారు. ఎన్నికల నియమావళి మేరకు కార్యక్రమం చేసినా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. 30 పోలీస్ యాక్ట్ అములులో ఉంది కనుక ర్యాలీ, రోడ్‌షో, మైకులకు అనుమతి తప్పనిసరని చెప్పారు. గ్రామాల్లో రెచ్చగొట్టే ప్రచారాలు చేయరాదన్నారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కవాతులో అసిస్టెంట్ కమాండెంట్ బినీత్, ఎస్ఎస్‌బీ సీఐ వర్మ, సీఐ సురేష్, ఎస్ఐ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.